సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

బోథ్: సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బోథ్, డిసెంబర్ 29 : మండలంలోని మర్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ నారాయణ శెట్టికి సీఎంఆర్ఎఫ్ కింద రూ.17,500 మంజూరయ్యాయి. ఆదివారం నేరడిగొండలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్ లబ్ధిదారుడికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సొనాలకు చెందిన కొస్మెటి దేవీదాస్ భార్య ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సదానంద్, నాయకులు సుధీర్ రెడ్డి, చిలుకూరి భూమయ్య, పాండురంగ్, రాహుల్, రమేశ్ ఉన్నారు.

సీపీఐ చరిత్రంతా పోరాటాలమయం

ఇచ్చోడ, డిసెంబర్ 29: సీపీఐ వందేళ్ల చరిత్ర అంతా పేదలు, అణగారిన వర్గాల పక్షాన పోరాటాలేనని ఇచ్చోడ మండల కార్యదర్శి కల్లెపల్లి గంగయ్య అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ శతాబ్ది దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఓట్లు, సీట్ల కోసం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది సీపీఐ మాత్రమేనన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

వడ్‌గాంలో రాయిసెంటర్ కార్యవర్గం

భీంపూర్, డిసెంబర్ 29 : భీంపూర్ మండలం వడ్‌గాంలో ఆదివారం రాయిసెంటర్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సార్‌మేడిగా రాయిసిడాం మాణిక్‌రావ్., ఉప సార్‌మేడిగా మడావి పాండురంగ్, ప్రచార కార్యదర్శులుగా మడావి లింబాజీ, సురేశ్, శంకర్, సంయుక్త కార్యదర్శులుగా కుమర అయ్యు, గంగాధర్, అశోక్, కాశీనాథ్, కోశాధికారులుగా భీంరావ్, లచ్చుపటేల్, వినోద్, శంభు, సలహాదారులుగా తెలంగరావ్, మనోహర్, దయానంద్, కాంతారావ్‌ను ఎన్నుకున్నారు. వీరిని గ్రామస్తులు సన్మానించారు.

గ్రామస్తులు ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి

బోథ్, డిసెంబర్ 29: గ్రామస్తులు ఐక్యంగా ఉంటేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్, ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ అన్నారు. ఆదివారం కౌఠ(బీ) గ్రామంలోని సమశక్తి రైతు సంక్షేమ సంఘ భవనంలో మన ఊరు- కౌఠ(బీ) 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. క్యాలెండర్‌ను రూపొందించిన ఉపాధ్యాయుడు వై లింగారెడ్డిని ఎంపీ, ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్, శ్రీధర్ రెడ్డి, భూషణ్, నరేందర్ రెడ్డి, భూమయ్య, సోమేశ్వర్, డాక్టర్ స్వామి, బాపురెడ్డి, గంగయ్య, రాజేశ్వర్, ప్రశాంత్, తాటిపెల్లి రాజు, సమశక్తి సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలించిన అధికారులు

కుబీర్, డిసెంబర్ 29: మండలంలోని అంతర్ని గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆదివారం ఎంపీడీవో నవనీత్ కుమార్, ఎంపీవో మోహన్‌సింగ్ పరిశీలించారు. సర్వే చేస్తున్న అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఎస్ఏ రహమాన్, జేపీఎస్ విజయ్‌కుమార్, గ్రామస్తులు ఉన్నారు.

చెక్‌పోస్టు వద్ద ఇష్టారాజ్యంగా విధులు

- సమయపాలన పాటించని బీట్ ఆఫీసర్లు
- చెక్‌పోస్టులో పని చేయని సీసీ కెమెరాలు

ఇచ్చోడ, డిసెంబర్ 29 : కేసీఆర్ ప్రభుత్వం అడువులను పెంచాలనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున అడవిలో మొక్కలు నాటి సంరక్షించింది. అడువుల్లో సీసీ కెమెరాలు, బేస్ క్యాంపులు, చెక్ పోస్టులు ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అడవులపై నిర్లక్ష్యం వహిస్తుంది. చెక్‌పోస్టులో విధులు నిర్వర్తించాల్సిన బీట్ ఆఫీసర్లు సమయపాలన పాటించడం లేదు. అందులో భాగంగానే ఇచ్చోడ, సిరికొండ మండలాల్లోని అటవీ ప్రాంతం నుంచి కలప, ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు సిరిచెల్మ రేంజ్ అటవీ అధికారులు, మండల సరిహద్దులో పొన్న ఎక్స్ రోడ్డు వద్ద చెక్‌పోస్టు (తనిఖీ కేంద్రం) ఏర్పాటు చేశారు. ఇక్కడ విధులు నిర్వర్తించాల్సిన బీట్ ఆఫీసర్లు ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. శనివారం విధులు నిర్వర్తించాల్సిన కుంటల బీట్ ఆఫీసర్ మరో బీట్ ఆఫీసర్ వచ్చే వరకు ఉండకుండా వెళ్లిపోయాడు. అక్కడ చెక్‌పోస్టులు పని చేయకపోవడంతో బీట్ ఆఫీసర్లు ఇష్టారీత్యా విధులు నిర్వర్తిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఇదే అదునుగా తీసుకున్న స్మగ్లర్లు యథేచ్ఛగా ఇసుక, కలప అక్రమ రవాణా చేస్తున్నారు.

జిల్లా అటవీ శాఖ స్పెషల్ పార్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

ఇచ్చోడ, సిరికొండ మండలాల్లోని బీట్ ఆఫీసర్లు సక్రమంగా విధులు నిర్వర్తించకపోవడంతో జిల్లా అటవీ శాఖ స్పెషల్ పార్టీ టాస్క్‌ఫోర్స్ అధికారులు కలప స్మగ్లర్లపై దాడులు చేస్తూ పట్టుకుంటున్నారు.

పొన్న ఎక్స్ రోడ్డు చెక్‌పోస్టు వద్ద విధుల్లో లేని బీట్ ఆఫీసర్

జిల్లా అటవీ శాఖ స్పెషల్ పార్టీ టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్న కలప వివరాలు

- ఈ నెల 14వ తేదీన సిరికొండ మండలంలోని రాంపూర్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 6 కలప సైజులు విలువ రూ.65 వేలు
- ఈ నెల 17న సిరికొండ మండలంలోని బోరింగగూడలో రూ.2 లక్షల విలువ చేసే టేకు కలపను పట్టుకున్నారు.
- ఈ నెల 23న ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ ఎల్లమ్మగూడ వద్ద రూ.30 వేల విలువ చేసే 20 టేకు చెక్కలు పట్టుకున్నారు.
- ఈ నెల 29న సిరిచెల్మ గ్రామం వైపు హరినాయక్ తండాలో ద్విచక్రవాహనాలపై తరలిస్తున్న రూ.27200 విలువ చేసే 12 టేకు సైజులు పట్టుకున్నారు.

స్థానికంగా విధులు నిర్వర్తించాల్సిన బీట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు తెలియకుండా స్మగ్లర్లు అక్రమంగా కలపను రవాణా చేస్తుంటే వారికి తెలియకపోవడంతో అనుమానాలకు తావిస్తుంది. జిల్లా అటవీ శాఖ

ఇటీవల బోరింగ్‌గూడలో పట్టుకున్న కలపతో టాస్క్‌ఫోర్స్ అధికారులు

టాస్క్ ఫోర్స్ అధికారులు వచ్చి దాడులు చేసి పట్టుకోవడం జరుగుతుంది. మండలంలో విధులు నిర్వర్తించే అటవీ శాఖాధికారుల నిర్లక్ష్యం చేయడంతోనే జిల్లా అధికారులు వచ్చిన పట్టుకోవడం జరుగుతుంది.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

బీట్ ఆఫీసర్లు చెక్‌పోస్టు, వారి బీట్ పరిధిలో విధులు సక్రమంగా నిర్వర్తించకుండా నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయి. ఎవరైనా ఇసుక, కలప అక్రమ రవాణకు పాల్పడితే అటవీ శాఖ ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలి.

-నాగస్వామి, ఎఫ్ఆర్‌వో

నేడు సీఆర్టీలకు జోగు రామన్న మద్దతుకు రాక

ఉట్నూర్, డిసెంబర్ 29: ఉట్నూర్ ఐటీడీఏ కేంద్రంలో 15 రోజులుగా సీఆర్టీల సమస్యల సాధనకు చేపట్టిన రిలే దీక్షకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న మద్దతు ప్రకటించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఆయన దీక్షా శిబిరాన్ని సందర్శించారు. సీఆర్టీల సమస్యలు తెలుసుకోనున్నట్లు మండల అధ్యక్షుడు పంద్ర జైవంత్‌రావ్ తెలిపారు.

సీఎం కప్ పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 29 : హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయిలో జరుగుతున్న సీఎం కప్ క్రీడాపోటీల్లో నిర్మల్ జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభకనబరుస్తున్నట్లు జిల్లా క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఆత్యపాత్య అండర్–17 బాలికల ఫైనల్స్‌లో సంగారెడ్డి, నిర్మల్ జిల్లా తలపడగా 18–17 పాయింట్స్‌తో సంగారెడ్డి విజయం సాధించగా నిర్మల్ జట్టు రెండోస్థానంలో నిలిచి రజత పతకం సాధించింది. హైదరాబాద్‌లోని జీఎంసీబీ కాంప్లెక్స్‌లో ఈ నెల 27 నుంచి 29 వరకు నిర్వహించిన కిక్ బాక్సింగ్ పోటీలో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. ఇందులో సీహెచ్ నక్షత్ర 55 కేజీల విభాగంలో రజత పతకం, పీ సుగంధ 46 కేజీల విభాగంలో కాంస్య పతకం, జీ మౌనిక 65 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించారు. వీరిని జిల్లా క్రీడల అధికారి ప్రత్యేకంగా అభినందించారు.

మనుమయ పట్టణ కార్యవర్గం

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 29: నిర్మల్ పట్టణ మనుమయ కార్యవర్గాన్ని ఆదివారం పట్టణ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూటపెల్లి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా రామతీర్థం, అధ్యక్షుడిగా అక్కనపెల్లి నరేశ్, ప్రధాన కార్యదర్శిగా మండాజి మారుతి, కోశాధికారిగా చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గోవర్ధన్, రాజలింగం, బ్రహ్మయ్య శివకుమార్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

ఇంద్రవెల్లి: నాటి గురువులతో 1998–99 బ్యాచ్

ఇంద్రవెల్లి, డిసెంబర్ 29 : ఇంద్రవెల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998–99 సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కాగ్నే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆనాటి గురువులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంఈవో నారాయణ, మాజీ హెచ్ఎం శివాజీ, మాజీ ఉపాధ్యాయులు కాంబ్లే ఉత్తమ్, కిషన్‌రావ్, మల్లేశం, మహేశ్, మారుతిరావ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉట్నూర్, డిసెంబర్ 29: ఉట్నూర్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో 2003–04 సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల అనంతరం ఆదివారం స్థానిక హెచ్‌కేజీఎన్ ఫంక్షన్ హాల్‌లో కలుసుకొని ఆత్మీయత పంచుకున్నారు. ఆనాటి గురువులను సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 29: నిర్మల్‌లోని రవి హైస్కూల్‌లో 2010–11 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక తన్వి బంకెట్‌హాల్‌లో ఆదివారం నిర్వహించారు. అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌రావు, ఉప ప్రధానోపాధ్యాయురాలు రాణి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉట్నూర్: 2003–04 పదో తరగతి బృందం

నిర్మల్‌చైన్‌గేట్ : 2010–11 పదో తరగతి బృందం

అమిత్ షాను మంత్రివర్గం నుంచి తప్పించాలి

మాట్లాడుతున్న రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్

ఎదులాపురం, డిసెంబర్ 29: పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎంరాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లోని సీపీఎం పార్టీ కార్యాలయంలో వివిధ లౌకిక ప్రజాస్వామిక రాజకీయా పార్టీలు, ప్రజా, సామాజిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్ షాను మంత్రివర్గం నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు విజ్జగిరి నారాయణ, సాజిదుద్దీన్, కాంగ్రెస్ నాయకులు నర్సింగ్, శంకరయ్య, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిర్ర దేవేందర్, సీపీఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు నంది రామయ్య, సీపీఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు వెంకట్ నారాయణ, అంబేద్కర్ సంఘాల జేఏసీ జిల్లా కార్యదర్శి దర్శనాల నగేశ్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు లంక రాఘవులు, సీనియర్ నాయకుడు బండి దత్తాత్రి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న , అన్నమొల్ల కిరణ్, ఐద్వా నాయకులు లంక జమున , ఆర్ మంజుల, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు స్వామి, ఆశన్న, గిరిజన సంఘం నాయకులు కిష్టన్న, ఉయికే విష్ణు, కేవీపీఎస్ నాయకులు గంగన్న పాల్గొన్నారు.

విజయోత్సవ శౌర్య దివస్‌ను విజయవంతం చేయాలి

ఇంద్రవెల్లి, డిసెంబర్ 29: ఇంద్రవెల్లిలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 1వ తేదీన నిర్వహించే 206వ బీమా కోరేగావ్ విజయోత్సవ శౌర్య దివస్‌ను విజయవంతం చేయాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉట్నూర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌ను అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేతో కలిసి బీమా కోరేగావ్ శౌర్య దివస్ కార్యక్రమానికి చెందిన పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ ప్రధానకార్యదర్శి కామ్‌రాజ్ వాగ్మారే, కోశాధికారి సునీల్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దిలీప్ మోరే, భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు పరత్వాగ్ దత్తా, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ నాయకులు మస్కే రాజ్‌వర్ధన్, లహుదాస్, లక్ష్మణ్, కుచ్రుబా, జితేందర్, ఉత్తమ్, సూర్యవంశీ, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

నర్సాపూర్ (జీ), డిసెంబర్ 29 : నర్సాపూర్ (జీ)లో మూడు, నాలుగు రోజుల నుంచి సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. మండలంలోని 10 గ్రామాల జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో గొల్లమాడ, నర్సాపూర్ (జీ) తలపడగా నర్సాపూర్(జీ) గ్రామం విజేతగా గెలుపొందారు. మొదటి బహుమతి నర్సాపూర్(జీ) ప్రైజ్‌మనీ రూ. 16వేలు, రెండవ బహుమతి గొల్లమాడ ప్రైజ్‌మనీ రూ.10 వేలు, మూడో బహుమతి నర్సాపూర్(జీ)(బీ) ప్రైజ్‌మనీ రూ. 5 వేలు బహుమతులను దక్కించుకున్నారు. కార్యక్రమంలో సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్, టీఎన్‌జీవోయూ ప్రెసిడెంట్ ప్రభాకర్, శ్రీనివాస్, గొల్లమాడ మాజీ సర్పంచ్ రాజేశ్వర్, గంగాధర్, గజేందర్ పటేల్, వెంకటేశ్ గౌడ్, నగేశ్, సాహెబ్ రావు, అనిల్ కుమార్, క్రాంతి కుమార్, యోగేశ్, నర్సాపూర్ (జీ) గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

దస్తురాబాద్, డిసెంబర్ 29: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోట వేణు కోరారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని గత కొద్ది రోజుల నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్న భోజన కార్మికులకు అల్పాహారం అందజేశారు.

రాళ్ల దాడి కేసులో నిందితుల అరెస్టు, రిమాండ్

గుడిహత్నూర్, డిసెంబర్ 29 : గుడిహత్నూర్‌లో ఇటీవల విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై రాళ్ల దాడి, వాహనాల ధ్వంసం చేసిన కేసులో 20 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్ నాగేందర్ తెలిపారు. ఆదివారం గుడిహత్నూర్‌లోని పోలీస్ స్టేషన్‌లో ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఆయన వెల్లడించారు. మండల కేంద్రంలో ఈ నెల 21న ఎస్సీ కాలనీలో ఓ బాలికపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడిని అదుపులోకి తీసుకునే క్రమంలో కొంత మంది అక్కడికి చేరుకొని పోలీసుల విధులను అడ్డుకోవడమేకాకుండా రాళ్ల దాడి చేయడంతో ఇచ్చోడ సీఐ భీమేశ్, ఎస్ఐ తిరుపతిలకు గాయాలయ్యాయి. వాహనాలు ధ్వంసం చేశారని ఆయన పేర్కొన్నారు. నిందితుని ఇంటిని కూడా తగలబెట్టారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం కావడంతో నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సంఘటనకు సంబంధించిన వీడియోల ఆధారంగా 21మంది నిందితులను గుర్తించి అరెస్టు చేశామన్నారు. ఏ-1గా ఉన్న మల్లేకర్ విజయ్ పరారీలో ఉన్నాడు. మిగతా 20 మందిని శనివారం అరెస్టు చేసి అదే రోజు రిమాండ్‌కు పంపామని పేర్కొన్నారు. 17 మందిని జిల్లా సబ్ జైలుకు, మరో ముగ్గురిని మైనర్ బాలలను నిజామాబాద్ జువైనల్ హోమ్‌కు తరలించినట్లు తెలిపారు.ఇన్వెస్టిగేషన్ అధికారి నార్నూర్ సీఐ అబ్దుల్ రజాక్, ఇచ్చోడ సీఐ భీమేశ్, గుడిహత్నూర్, బోథ్ ఎస్ఐలు కే మహేందర్, ఎల్ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

దారి దోపిడీ నిందితుల అరెస్టు, జూడిషియల్ రిమాండ్‌కు తరలింపు

గుడిహత్నూర్, డిసెంబర్ 29 : గుడిహత్నూర్ సమీపంలో జాతీయ రహదారిపై ఇటీవల రాత్రి ఓ ముఠా దారి దోపిడీకి యత్నించిన నలుగురిని ఎస్ఐ మహేందర్ తన సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని జవహర్‌నగర్ ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా పట్టుకున్నారు. ఇచ్చోడ సీఐ భీమేశ్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండల కేంద్రానికి చెందిన బండి సురేశ్ మచ్చాపూర్ గ్రామ శివారులోని జై దుర్గా వైన్స్‌లో పని చేస్తున్నాడు. ఆయన 25న రాత్రి వైన్స్ మూసివేసి వ్యాపారానికి సంబంధించిన రూ.మూడున్నర లక్షల తీసుకొని బైక్‌పై ఇంటికి వస్తుండగా మండల కేంద్రానికి సమీపంలో గుగ్గె రోహన్, సింబెట్టి సాయికుమార్, మేశల ఆజయ్, ఎల్లెందుల శివప్రసాద్ అతని బైక్‌ను అటకాయించి కత్తితో దాడి చేసి డబ్బులు లాక్కునే ప్రయత్నం చేశారు. కేకలు వేయడంతో డబ్బులను వదిలేసి పారిపోయారు. ఆ సమయంలో వారి ముఖాలకు ఉన్న మాస్కులు పడిపోవడంతో సీసీ కెమెరా పుటేజీల ఆధారంగా గుర్తించి, పట్టుకొని విచారించగా దారి దోపిడీ వివరాలు వెల్లడించారు. ఆ నలుగురిపై కేసు నమోదు చేసి జూడిషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ భీమేశ్ పేర్కొన్నారు. ఎస్ఐ మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

ఇచ్చోడ, డిసెంబర్ 29: అక్రమంగా తరలిస్తున్న టేకు కలపను పట్టుకున్నట్టు జిల్లా టాస్క్ ఫోర్స్ రేంజ్ అధికారి గంటల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో దుండగులు సిరిచెల్మ గ్రామం వైపు నుంచి హరినాయక్ తండా అడ్డదారి మార్గంలో ఇచ్చోడ వైపు అక్రమంగా ద్విచక్రవాహనంపై 12 టేకు సైజులు తరలిస్తున్నారు. రాత్రి గస్తీలో కాపు కాసి పట్టుకున్నట్లు తెలిపారు. దుండగులు పారిపోగా కలప, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న కలప విలువ రూ.27,200 ఉంటుందన్నారు. కేసు నమోదు చేసి దుండగుల వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడిలో సజన్ లాల్, విశ్వజిత్, నౌసిలాల్, శివచరణ్ బీట్ అధికారులు, సాయి డ్రైవర్ ఉన్నారు.

ఐకేపీ వీవోఏ నూతన జేఏసీ ఎన్నికలు

బేల, డిసెంబర్ 29: మండలంలోని ఐకేపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీవోఏల మండల నూతన జేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. మండలకేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మలేకర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా ప్రవీణ్ కుమార్, గౌరవాధ్యక్షుడిగా గంగాధర్, కార్యదర్శిగా గేడం దత్తాత్రేయ, కోశాధికారిగా లత, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అపర్ణ, ఉపాధ్యక్షులుగా డీ గణేశ్, వై శ్రీనివాస్, కే రవీందర్, బీ దత్తు, ప్రచార కార్యదర్శిగా సల్మాన్ ఖాన్, సహాయ కార్యదర్శిగా హన్మాండ్లు, కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జైనథ్ మండల కార్యదర్శి రామన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-AII

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ ధర్నా

- ఆదిలాబాద్‌లో కేటీఆర్ అభిమాని ఆందోళన

ఆదిలాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ ఆదిలాబాద్‌లో ఆందోళనలు ప్రారంభమయ్యాయి. ఆదిలాబాద్ పట్టణంలోని రాంనగర్‌కు చెందిన కేటీఆర్ వీరాభిమాని నక్క విజయ్‌కుమార్ అనే వ్యక్తి ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో 'డోంట్ అరెస్ట్ కేటీఆర్, కన్నీటి బాధ' అని ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకుని టెంట్ వేసుకుని ధర్నా చేపట్టాడు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లాగా రాష్ట్రాన్ని పాలించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సాధ్యం కావడం లేదని తెలిపారు. పాలన సాధ్యంకాక కేసీఆర్ పైన కేసులు పెడుతున్నారని విమర్శించాడు. రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. పేద ప్రజలకు మేలు జరిగేలా కేసీఆర్, కేటీఆర్ వంద సంవత్సరాల వద్ద వంద సంవత్సరాల ప్రణాళిక ఉందన్నారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే తాను నిరాహార దీక్ష చేపడుతామని నక్క విజయ్‌కుమార్ హెచ్చరించారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీకి జరిమానా

భీంపూర్, డిసెంబర్ 29: తాంసి(కే) పెన్‌గంగ నుంచి మహారాష్ట్ర వైపు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని భీంపూర్ పోలీసులు పట్టుకున్నారు. దానికి సంబంధించి మైనింగ్ అధికారులు పరిశీలన చేసి ఆదివారం రూ.80 వేలయాభై జరిమానా విధించినట్లు భూగర్భ జలవనరుల శాఖ(మైనింగ్) ఏడీ రవీందర్, భీంపూర్ ఎస్ఐ కలీం అహ్మద్, ఏఎస్ఐ ముంతాజ్ స్పష్టం చేశారు.

ఎస్ఈటీయూ జిల్లా కమిటీ ఎన్నిక

ఎదులాపురం, డిసెంబర్ 29: స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ యూనియన్ (ఎస్ఈటీయూ) ఆదిలాబాద్ జిల్లా కొత్త కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం గౌరవాధ్యక్షుడిగా చందన్ బాబు, ప్రధాన సలహాదారుడిగా గడుగు మహేందర్, అధ్యక్షుడిగా బీ వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా బండారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సంజీవ్, వరలక్ష్మి, కార్యదర్శిగా ఎన్ ప్రశాంత్, కోశాధికారిగా శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్జీటీ ప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ఎదులాపురం, డిసెంబర్ 29: చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీ నగేశ్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో అన్యువల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పీఈటీఏ జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, ఎన్ఎస్ఐ అండ్ వీజీఎస్ డిఫెన్స్ అకాడమీ రాకేశ్, ప్రిన్సిపాల్ కమలాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ స్వరూప పాల్గొన్నారు.

3న ఎస్సీ వర్గీకరణపై బహిరంగ విచారణ, అభిప్రాయ సేకరణ

ఎదులాపురం, డిసెంబర్ 29 : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై విచారణకు జనవరి 3న కమిషన్ సభ్యుడు రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ జడ్జి షమీమ్ అక్తర్ జిల్లాకు రానున్నట్లు ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై వివరణాత్మక అధ్యాయనం కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల నాయకుల అభిప్రాయాలపై బహిరంగ విచారణ చేపట్టనున్నారు. ఉమ్మడి జిల్లా ఎస్సీ కులాల సంఘాల ప్రతినిధులతో జిల్లా కలెక్టరేట్‌లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించే బహిరంగ విచారణకు పెద్ద సంఖ్యలో హాజరై వినతి పత్రాలు, సలహాలు సూచనలు, ఇవ్వాలని సూచించారు.

ఉచిత వైద్య శిబిరం

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 29: ఎర్వచింతల్ గ్రామంలో ఎన్నారై పన్నెల జనార్దన్ సమక్షంలో అప్త(అమెరికా ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ దండే విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, మున్సిపల్ చైర్మన్లు ఈశ్వర్, రాజురా సత్యం, దయానంద్, రమేశ్ పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

పెంబి, డిసెంబర్ 29: మండలంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన పూజ పురిటి నొప్పులతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు ఆదివారం ఉదయం అంబులెన్స్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. కడెం నుంచి వచ్చిన అంబులెన్స్‌లో పూజను ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా పురిటినొప్పులు అధికమయ్యాయి. ఈఎంటీ కృష్ణ ఆమెను పరీక్షించి చాకచక్యంగా ప్రసవం చేశారు. పూజ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. అంబులెన్స్ పైలెట్ రాకేశ్, ఆశకార్యకర్త ఉన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

ఎదులాపురం, డిసెంబర్ 29: ఆదిలాబాద్‌లోని శాంతినగర్‌కు చెందిన భవాని గత నెలలో రూ.27వేల విలువ గల సెల్‌ఫోన్ బస్టాండ్ వద్ద పోగొట్టుకుంది. బాధితురాలు సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేశారు. ఆదివారం టూ టౌన్‌లో సీఐ సీహెచ్ కరుణాకర్ రావ్ బాధితురాలు తండ్రికి సెల్‌ఫోన్ కానిస్టేబుళ్లు సంజీవ్, ప్రవీణ్, నరేందర్‌తో కలిసి అందజేశారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్ తిరిగి ఇచ్చినందుకు పోలీసులకు బాధితురాలు తండ్రి ధన్యవాదాలు తెలిపారు.

రహదారిపై దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు

ఎదులాపురం, డిసెంబర్ 29: ఆదిలాబాద్ రైతు బజార్ ముందు రైతులు ఆదివారం ఆందోళన చేపట్టారు. వ్యాపారులకు రైతు బజార్‌లో అవకాశం ఇవ్వడంతో తాము రోడ్డుపైన విక్రయాలు చేయాల్సి వస్తోందని వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న వన్ టౌన్ సీఐ బీ సునీల్ కుమార్ అక్కడికి చేరుకున్నారు. రైతులతో మాట్లాడి ఆందోళన విరమింపచేశారు. రైతుబజార్ లోపలనే విక్రయాలు జరుపుకోవాలని, బజార్ ముందు రహదారిపై దుకాణాలు పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జోనల్ చాంపియన్‌గా శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు

ఎదులాపురం, డిసెంబర్ 29 : నిజామాబాద్‌లో శ్రీ చైతన్య స్కూల్స్ ఆధ్వర్యంలో శని, ఆదివారంలో నిర్వహించిన జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, రన్నింగ్, క్యారం, వాలీబాల్ విభాగాల్లో మొదటి, రెండవ స్థానంలో ఉండి వరుసగా రెండవ సారి జోనల్ చాంపియన్‌గా ఆదిలాబాద్ శ్రీ చైతన్య బ్రాంచ్ అందుకున్నది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చదువులోనే కాకుండా ఆటల్లో కూడా చాంపియన్‌గా నిలిచినందుకు విద్యార్థులను, పీఈటీలను అభినందించారు. కార్యక్రమంలో నిజామాబాద్ జోనల్ ఏజీఎం సదాశివ రెడ్డి, ఏజీఎం సతీశ్ రెడ్డి , జోనల్ కోఆర్డినేటర్ నరేంద్ర పాల్గొన్నారు.